నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 07 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

## రాజకీయ చైతన్యానికి మారుపేరు

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**




నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సౌత్ మోపూరు గ్రామంలో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో

### 9న ఆత్మకూరుకు
## ఐదుగురు మంత్రులు రాక

- ఖరారైన మంత్రుల పర్యటన
- మంత్రి ఆనం ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు
- హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, సవిత, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి


మంత్రి ఆనం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 9న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈనెల 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతారాములు స్వామివారి ఆలయానికి భూమిపూజ, ఉదయం 10.30 గంటలకు పంచాయతీరాజ్ అతిథి గృహ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు ఆర్అండ్‌బి అతిథిగృహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు బీసీ ఆర్ఎస్ బాలికల పాఠశాలలో పాత్రికేయుల సమావేశం అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. ఈ కార్యక్రమాలకు ఆయా శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

# కర్నూలు వద్దు.. అమరావతి ముద్దు

### రాజుకుంటున్న రాష్ట్ర హైకోర్టు బెంచ్ రగడ




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయ తలపెట్టిన రాయలసీమ హైకోర్టు బెంచ్ పరిధిలోకి నెల్లూరు జిల్లా పరిధిని చేర్చడాన్ని నెల్లూరు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు కర్నూలు పరిధిలో వద్దు.. అమరావతి ముద్దు.. అని వాళ్ళు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం బార్ అసోసియేషన్ హాలులో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో న్యాయవాదులు మాట్లాడుతూ.. కర్నూలులో హైకోర్టు బెంచిని ఏర్పాటు చేయడాన్ని పూర్తిగా స్వాగతిస్తున్నామని, అయితే కర్నూలు బెంచి పరిధిలోకి నెల్లూరు జిల్లాను చేర్చడాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో దాదాపు నెలరోజుల పాటు విధులు బహిష్కరించి నిరసన తెలిపామని, ప్రస్తుత ప్రభుత్వానికి తమ అసమ్మతిని తెలియజేసేందుకు శుక్రవారం కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు సుప్రీంకోర్టుతో సహా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత అధికారులందరికీ లేఖ రాయనున్నట్లు న్యాయవాదులు తెలిపారు. శుక్రవారం జరిగే విధులు బహిష్కరణకు న్యాయవాదులందరూ పూర్తిగా సహకరించాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమామహేశ్వర్‌రెడ్డి, సుందరయ్య యాదవ్ పేర్కొన్నారు.

### డీ-వార్మింగ్ డేను
## కచ్చితంగా పాటించాలి




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

పిల్లల ఆరోగ్యం మెరుగుపడి వారి మానసిక, శారీరక అభివృద్ధికి నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం కలెక్టరేట్లోని -మిగతా 2లో

### ఖాళీ స్థలాల యజమానులకు
## నోటీసులు ఇవ్వండి

### కమిషనర్ సూర్యతేజ




నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 33వ డివిజన్ నేతాజీనగర్, వెంగళరావునగర్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు.

## రూప్.. నీ అరుపులకు బెదరం !

### కార్పొరేటర్ బొబ్బలి ధ్వజం



నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ సభ్యులను బెదిరించాలని చూస్తే.. వైసీపీ చూస్తూ ఊరుకోదని కార్పొరేటర్ బొబ్బిల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. 2లో

## రైతు సమస్యలను పరిష్కరించండి

### జేసీకి విన్నవించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గం రైతు సమస్యలపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కలక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కార్తీక్‌తో సమావేశమయ్యారు. ప్రభుత్వం వరి రైతులకు ప్రకటించిన -2లో

# ప్రతి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు

- రైతులు సూచించిన సమస్యల పరిష్కారానికి కృషి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు
- జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో వరి పంట కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి రైతుకు కూడా మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైతు సంఘాల నాయకులు, రైతులతో జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు పలు సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విన్నవించారు. ప్రధానంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పించాలని, రైతుసేవా కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునేలా చూడాలని, లోడింగ్ సమయంలో ఎక్కువసేపు వేచి ఉండకుండా చూడాలని కోరారు. ధాన్యం డబ్బులను కూడా ప్రభుత్వం ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హమాలీ, రవాణా ఖర్చులను రైతులకు చెల్లించలేదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మిల్లర్లు, దళారులు ధాన్యం ధరలు తగ్గించి కొనుగోలు చేసే చర్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కోతల సమయంలో గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని విన్నవించారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు మొబైల్ డయ్యర్లను సమకూరిస్తే రైతుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడ్తామన్నారు. ప్రతి గింజను కూడా మద్దతు ధరకంటే తక్కువ కాకుండా కొనుగోలు చేయించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం పని చేస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించి ధాన్యం ధరలను పర్యవేక్షిస్తారన్నారు. వ్యవసాయశాఖ, పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని చర్యలు చేపట్టామన్నారు. తేమ శాతాన్ని కూడా రైతు సేవా కేంద్రాల్లోనే నిర్ధారించి మిల్లర్లు కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. గన్నీ బ్యాగులు సరిపడ అందుబాటులో ఉంచుతా మన్నారు. జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా మద్దతు ధరకే ధాన్యం అమ్ముకునేలా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, సివిల్ సప్లయిస్ డీఎం లక్ష్మీనరసింహారావు, రైతు సంఘ నాయకులు కోటిరెడ్డి, మల్లారెడ్డి, రాధాకృష్ణమ నాయుడు, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూప్.. నీ అరుపులకు బెదరం

### కార్పొరేటర్ బొబ్బలి ధ్వజం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ సభ్యులను బెదిరించాలని చూస్తే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌ను ఉద్దేశించి మాట్లాడారు. గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. డిప్యూటీ మేయర్ ఎన్నికలో జరిగిన మోసాన్ని ఎదుర్కొంటామని, అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీలో గెలిచి టీడీపీలో అజమాయిషీ చెలాయిస్తున్న కార్పొరేటర్లందరు నీతిగా వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం ప్రభుత్వంలో గెలిచి చూపాలని అంటూ సవాల్ విసిరారు. రూప్ కుమార్ యాదవ్‌కు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని విమర్శించేస్థాయి కాదన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని దేశంలో అత్యంత తెలివి గల ఉపాధ్యాయులు ఓట్లు వేసి గెలిపించుకున్నారని సూచించారు. నీలాగా వైసీపీ కార్పొరేటర్ల ఓట్లతో గెలిచి డిప్యూటీ మేయర్ పదవి దక్కించుకున్నామని గుర్తు చేసుకోవాలన్నారు. ఏమాత్రం దమ్ముంటే వైసీపీ ఇచ్చిన డిప్యూటీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేటర్ సత్తార్, నెల్లూరు మదర్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక 33వ డివిజన్ నేతాజీనగర్, వెంగళరావు నగర్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. చెత్త సేకరణ వాహనాల ద్వారా ప్రచారం నిర్వహించి ఖాళీ స్థల యజమానులు వారి ప్రాంగణాలను శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఖాళీ స్థలాలలో అవసరమైన జంగిల్ క్లియరెన్స్ చేయుంచి, సమాంతరంగా మట్టిని చదునుచేసి పిల్లలు ఆడుకునేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శికి షోకాజు నోటీసు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ పనులను డివిజన్ పరిధిలో వేగవంతం చేసి ప్రతి ఇంటినుంచి డ్రైనేజ్ కనెక్షన్ తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ బిజిలి యోజన పథకంపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సదుపాయం పొందేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ ఉద్యోగుల గృహాలలో సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ సదుపాయం పొంది, మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలని, సూర్య బిజిలి యోజన పథకంతో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలని కమిషనర్ ఆకాంక్షించారు. తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగులంతా సూర్య ఘర్ బిజిలి యోజన పథకాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా ఉద్యోగులందరికీ సర్కులర్ పంపించాలని కమిషనర్ ఆదేశించారు. ఎనర్జీ సెక్రటరీ ప్రతిరోజు ఉదయం తనిఖీలకు రావడం లేదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వార్డ్ ఎనర్జీ సెక్రటరీస్‌కి షోకాజ్ నోటీసులు జారీ చేయమని అధికారులకు ఆదేశించారు. అనంతరం స్థానిక వెంగళరావు నగర్‌లోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి నిర్వాహకులకు వివిధ సూచనలు కమిషనర్ జారీ చేశారు. అదే విధంగా స్థానిక డివిజన్ పరిధిలోని అన్ని డ్రైనేజీ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాల సమస్య లేకుండా ప్రతి విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్కువ వెలుగులు ఇచ్చే హైమాక్స్ లైట్లు అమర్చాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్‌రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చేన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, స్థానిక నాయకులు హజరత్ నాయుడు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రాజకీయ చైతన్యానికి

## మారుపేరు సౌత్ మోపూరు గ్రామం




**నెల్లూరు రూరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సౌత్ మోపూరు గ్రామంలో అభివృద్ధి పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే సౌత్ మోపూరు గ్రామానికి 2 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులను అభివృద్ధి పనులకు కేటాయించామని, రాజకీయ చైతన్యానికి మారుపేరు సౌత్ మోపూరు గ్రామమని తెలిపారు. గత 3 ఎన్నికల్లో పార్టీలకతీతంగా నన్ను ఆదరించి భారీ మెజారిటీలు ఇచ్చిన గ్రామాల్లో సౌత్ మోపూరు గ్రామం ఒకటి అని పేర్కొన్నారు. ఎన్నికల వేళ మాత్రమే పార్టీ జెండాలు, అజెండాలు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉండవని తెలిపారు. నేను టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశానంటే పని పూర్తికావలసిందే అని తెలిపారు. అదేవిధంగా నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రతి ఇంటికి వస్తున్నాడు.. ఆదరించండి.. ఆశీర్వదించండి.. నన్ను మించి నా తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల మనస్సును గెలుచుకుంటాడని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, జడ్పీ కో-ఆప్షన్ మెంబెర్ అల్లాబక్షు, సర్పంచ్ తిరువీధుల పోలయ్య, ఎంపీటీసీ రాపూరు చెంచమ్మ, ఉప సర్పంచ్ చల్లా నరసయ్య, టీడీపీ నాయకులు రాపూరు శేఖర్, ఎం.భాస్కర్, పడవల మురళి, అరెద్దుల మణి, పెళ్లూరు రవీంద్ర, తుళ్లూరు పెంచలయ్య, వెలసిరి మస్తాన్, చీమల సుధాకర్, పముజుల రాజేష్, విజయ్ భరత్, పముజుల గోపాలయ్య, వంగపూడి శివయ్య, అశోక్, కాలయ్య, వెంకటేశ్వర్లు, మొర శివ, పనేం సునీల్, బండి శీనయ్య, జక్కల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీ-వార్మింగ్ డేను కచ్చితంగా పాటించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అంగన్వాడీలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలోని 19 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ ఈ మాత్రలు సోమవారం అందించాలన్నారు. ఆ రోజున విద్యార్థినీ విద్యార్థులందరూ ఖచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యేవిధంగా ముందుగానే తెలియజేయాలన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గి, ఆకలి పెరిగి, పోషకాలు మెరుగుపడి చదువులపై ఆసక్తి కలుగుతుందన్నారు. వారి శారీరిక, మానసిక పురోభివృద్ధికి అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మెరుగైన ఆరోగ్య సమాజాన్ని నిర్మించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన కార్యక్రమానికి అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం.. అనే ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు కలిసి ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, డీసీహెచ్ఎస్ రమేష్ నాథ్, డీఈవో బాలాజీరావు, సమగ్ర శిక్ష ఏపీవో వెంకట సుబ్బయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించండి

*(మొదటి పేజీ తరువాయి)*

గిట్టుబాటు ధర కల్పించేలా చొరవ తీసుకోవాలని కోరారు. రైతు సేవా కేంద్రాలలో ద్వారా జరిపే ధాన్యం కొనుగోళ్లలో కీలక పాత్ర పోషించే సహకార సొసైటీ సిబ్బందికి చెల్లించాల్సిన కమీషన్ల తాలూకు బకాయిలు చెల్లించాలని ఆమె జాయింట్ కలెక్టర్ కార్తీక్ దృష్టికి తెచ్చారు. డెల్టా ప్రాంతమైన కోవూరు ప్రాంతంలో ఫిబ్రవరి రెండోవారం నుంచి వరి కోతలు మొదలవుతున్న నేపథ్యంలో రైతులకు ఖాళీ గోతాములు, హమాలీల కొరత రాకుండా చూడాలన్నారు. ధాన్యం రవాణాకు సంబం ధించి ఎటువంటి అవాంతరాలు లేకుండా అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, నియోజక పరిధిలోని రైతు నాయకులు, నీటి సంఘ నాయకులు అత్తిపల్లి శివారెడ్డి, ఆదాల శివారెడ్డి, నెల్లూరు రమణారెడ్డి, మందపాటి రమణారెడ్డి, బత్తుల హరికృష్ణ, పాశం శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ ఉచిత దంత వైద్య శిబిరానికి కొత్తపల్లి సహకారం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** నారాయణ దంత వైద్యశాల గురువారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి తిరుపతి పార్లమెంటు నియోజక వర్గ టీడీపీ గౌరవ అధ్యక్షులు, బ్రాహ్మణ సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ కొత్తపల్లి రమేష్ కుమార్ సహకారం అందించారు. గురువారం బ్రహ్మదేవం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల నందు నారాయణ దంత వైద్యశాల ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా దంతాలకు సంబంధించిన వ్యాధులు ఉన్నవారు ఉచితంగా ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. దంతాలు చూపించుకున్న వారికి పళ్ళు శుభ్రం చేయడం, అదేవిధంగాపళ్ళకు సిమెంటు పెట్టడం లాంటి వైద్య సదుపాయాలను నారాయణ దంత హాస్పిటల్ వైద్యులు కల్పించారు. అనంతరం వైద్య శిబిరాన్ని ఉద్దేశించి అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి ప్రసంగించారు. గ్రామస్థులకు పైసా ఖర్చు లేకుండా హాస్పిటల్ యాజమాన్యం దంత వైద్యం అందించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. సామాజిక సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య, కలికి మధుసూదన్ రెడ్డి, చింతా సుబ్బారామిరెడ్డి, దువ్వూరు ప్రభాకర్‌రెడ్డి, మారుబోయిన వెంకటరమణయ్య, పసుపులేటి లక్ష్మి ప్రసాద్, గోలి రాము, బద్రి, నెట్టాంబాక రాంమోహన్, మారుబోయిన గోపాలయ్య, మారుబోయిన ప్రసాద్, ఉప్పల ప్రసాద్, మేకల పెంచలయ్య, మారుబోయిన రవి, షేక్ అబ్దుల్ ఖాదర్, మారుబోయిన జయరామయ్య, వలిపి వెంకటేశ్వర్లు, మంగపతి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది సంవత్సరాల పరిపాలనపై స్పెషల్ ఆడిటింగ్

## రికార్డులు పరిశీలించిన ఆడిటింగ్ బృందం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** 2016 సంవత్సరం నుంచి 2024 మార్చి వరకు ముత్తుకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన అభివృద్ధి పనులు, బిల్లులు చెల్లింపులు, ఖర్చు పెట్టడం తదితర అంశాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు ఎనిమిది సంవత్సరాల పరిపాలన విధానంపై జిల్లా ఆడిటింగ్ అధికారి తిరుపతయ్య గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో క్షేత్రస్థాయిలో ఆడిటింగ్ చేశారు. తన బృందంతో కలిసి రికార్డులు పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో నిధులు దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఆరోపణలపై చాలా కాలంగా విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ స్పెషల్ ఆడిటింగ్ చర్చనియాంశంగా మారింది. కార్యాలయంలో ఉన్న రికార్డులను అన్ని కోణాల్లో ఆడిటింగ్ బృందం పరిశీలించి తమకు అవసరమైన సమాచారాన్ని తీసుకెళ్లారు. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారులు తెలియజేశారు.

# విద్యుత్ మొండి బకాయిలను వసూలు చేయండి : ఎస్ఈ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అన్ని కేటగిరిలకు సంబంధించిన విద్యుత్ మొండి బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ పేర్కొన్నారు. ఉదయగిరి పట్టణంలోని ఈఆర్వో కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకొనేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 200యూనిట్ల కంటే అదనంగా వాడిన బకాయిలను సైతం వసూలు చేయాలన్నారు. అలాగే ఈఆర్వో కార్యాలయంలో సిబ్బంది వివరాలు తెలుసుకొని విధులకు ఎవరెవ్వరు హాజరవుతున్నారా అని తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాసులు, ఏఈలు ఖుద్దూస్బాషా, శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలే పరిష్కరించేందుకే జనవాణి కార్యక్రమం : జనసేన నాయకులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొణిదల పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనవాణి కార్యక్రమం ప్రారంభించారు. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ పర్యవేక్షకులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్, టిడ్కో చైర్మన్ సూచన ప్రకారం ప్రతి బుధవారం, శనివారం, జనవాణి నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే గురువారం నెల్లూరు పట్టణంలోని, గోమతి నగర్, జనసేన పార్టీ, జిల్లా ఆఫీసులో, జనవాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో, జనసేన నాయకులు, నూనె మల్లికార్జున్ యాదవ్, గునుకుల కిషోర్, పవన్ యాదవ్, గుర్రం కిషోర్, షైక్ లాల్ మస్తాన్, హరి, ఆఫీస్ ఇన్‌చార్జ్ జమీర్, పాల్గొని అర్జీదారుల నుండి, అర్జీలు స్వీకరించి, పరిశీలించి, వెంటనే వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి, పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

# యానాదుల సమస్యల పరిష్కారానికి కృషి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసి పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బృందం మండలంలోని బండగానిపల్లి పంచాయతీ కొత్తపల్లి యానాది కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేయాలని, భూ పట్టాలు ఇచ్చినా హద్దులు చూపలేదని, ఆర్ అండ్ బీ స్థలాల్లో నివాసం ఉంటున్న తమను ఖాళీ చేయాలని అధికారులు బెదిరిస్తున్నారని తదితర బృంద సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలశిల చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష నాయకులు తిరివీది సతీష్ చంద్ర, పొట్టేళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో విద్యార్థులు, గ్రామస్తులు ఆందోళన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మూడు గ్రామాలైన కొత్తపాలెం, గాదెల వాగు, సుబ్బారెడ్డి పాలెం గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు గురువారం జరిగినాయి. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ పాఠశాలలను సమీపంలోని స్కూల్స్‌కు తరలించాలన్న ప్రతిపాదన తీసుకురాగా ఆందోళన ప్రారంభం జరిగింది. ముసునవారిపాలెం గ్రామపంచాయతీ కొత్తపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకొని స్కూలు ఇక్కడే ఉండాలంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అంతేకాకుండా గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు, సంయుక్తంగా ఆందోళన చేశారు. పై రెండు గ్రామాల్లో కూడా విద్యార్థులు పాఠశాలల్లో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వేరే పాఠశాలలో విలీనం చేయొద్దని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిరుమలాపురం ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో 3, 4, 5వ తరగతులు చదివే తమ పిల్లలను దుంపవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయవద్దని గురువారం పీఎంసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో-2 శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా కూలినాలి చేసుకొని జీవనం సాగించే వారమని, గ్రామంలో పాఠశాల ఉంటే శ్రద్ధగా అక్కడికెళ్లి చదువుకుంటారన్నారు. పాఠశాలలో 3, 4, 5 తరగతులను విలీనం చేస్తే పలువురు విద్యార్థులు విద్యకు దూరమవుతారన్నారు. పీఎంసీ తీర్మానం చేసి అక్కడే ఆయా తరగతులు కొనసాగేలా చర్యలు చేపట్టాలన్నారు.. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. స్పందించిన ఎంఈవో మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపుతామన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందుకు చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సహాయ మలేరియా అధికారి నాగార్జున తెలిపారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ ఆఫీసర్లకు జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో మాసాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డెంగ్యూ, చికెన్ గునియా మలేరియా పాజిటివ్ కేసులు వచ్చిన ప్రాంతాల్లో తీసుకొనవలసిన నివారణ చర్యలు గురించి అవగాహన కలగజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదేవిధంగా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా తీసుకొనవలచిన ముందస్తు చర్యలపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కేసులు నమోదు నమోదవుతున్న దృష్ట్యా క్వాలిటీగా చర్యలు తీసుకొని కొత్త కేసులు నమోదు కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే జరుగు సమయంలో మానిటరింగ్ చేసి ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు తగు సూచనలు సలహాలు అందజేయాలని తెలియజేశారు. ఫైలేరియా కేసులు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సబ్ యూనిట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వ్యాధి నిరోధక టీకాల పై ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్ స్టాప్, అర్బన్ పరిధిలోని కమ్యూనిటీ ఆర్గనైజర్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సుజాత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, సెప్టెంబర్ నెలలో హెడ్ కౌంట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం గర్భవతులు, 0-2 సంవత్సరా పిల్లలు, 0-5 సంవత్సరాల పిల్లలను గుర్తించి, వారికి ఇవ్వవలసిన వ్యాధినిరోధక టీకాలు కొరకు ప్రణాళిక తయారు చేసి, ఆ ప్రణాళిక ప్రకారం వారికి టీకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా హెడ్ కౌంట్ సర్వే నిర్వహించి, ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలియజేశారు. ప్రాథమిక కేంద్రాల పరిధిలోని మండల అధికారులతో కోఆర్డినేషన్ సమావేశం ఫిబ్రవరి నెల 10వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. హెడ్ కౌంట్ సర్వే రిజిస్ట్రేషన్ యు విన్ యాప్‌లో ఫిబ్రవరి 28లోపు అప్లోడ్ చేయవలెను. సచివాలయం పరిధిలో మైక్రో యాక్షన్ ప్లాన్ మార్చి 5లోపు తయారు చేసుకోవాలి. ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వారు మార్చి నెల 10వ తేదీ లోపు మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలి. ప్రాథమిక, అర్బన్ ఆరోగ్యం వారు తయారు చేసిన మైక్రో యాక్షన్ ప్లాన్ మార్చి నెల 15వ తేదీ కల్లా జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి వారి కార్యాలయంకు పంపించాలి. జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారిణి వారి కార్యాలయం నుండి మార్చి నెల 20వ తేదీ కల్లా రాష్ట్ర వ్యాధినిరోధక టీకాల అధికారి వారి కార్యాలయంకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాదరవల్లి, మాస్టర్ ట్రైనర్ డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డి, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోనికస్టిఫీ, అర్బన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త ప్రభుత్వంతో మారిన పరిపాలన





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజాపాలన మళ్లీ గాడిలో పడుతోందని, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పునరుద్ధరించబడ్డాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు సబ్సిడీతో స్వయం ఉపాధి రుణాల పంపిణీని ప్రభుత్వం తిరిగి అమలు చేయనుంది. 2014-19 మధ్య అమలైన పథకాలు మళ్లీ ప్రారంభమయ్యే అవకాశముంది. వెంకటాచలం మండలం ఎగువమిట్టలో రూ.25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను, గోకులంను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. గత ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతిందని విమర్శలు వినిపిస్తున్నాయి. రీసర్వే పేరుతో రైతుల భూ రికార్డులలో మార్పులు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి.మద్యం పాలసీలో భారీ అక్రమాలు జరిగాయని, వాటిపై విచారణ మొదలైందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంతో పారదర్శక పాలనకు మార్గం సుగమమవుతుందనే అంచనాలు ఉన్నాయి. అభివృద్ధి, సంక్షేమం సమతులంగా కొనసాగించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## ఆదాలను కలిసిన మలిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని గురువారం సాయంత్రం నెల్లూరులోని ఆదాల కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు రాజకీయ అంశాలను చర్చించారు.

## తాగునీటికి కలిగిన అంతరాయాన్ని పరిశీలించిన కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని పొరపాలక సంఘ పరిధిలో 30వ వార్డు వైకుంఠపురం ప్రాంతం నందు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదురుగా ఉన్న మున్సిపల్ పైపులైను లీకేజీ రావడం జరిగింది. అనంతరం విషయం తెలుసుకున్న కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆ ప్రాంతంలో పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## వెంకట శేషమ్మను పరామర్శించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం మన్నకి దిన్నె గ్రామం వాస్తవ్యులు వెంకట శేషమ్మ అనారోగ్యంతో నెల్లూరులోని సింహపురి వైద్యశాల నందు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలే పార్టీ సుబ్బానాయుడు వైద్యశాలకు వెళ్లి శేషమ్మను వాళ్ళ కుటుంబ సభ్యులు పరామర్శించి డాక్టర్లుతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అలాగే ఈమె త్వరగా కోలుకునే విధంగా దేవుడుని కోరుకున్నారు.

## ఒకరి రక్తదానం మరో ముగ్గురుకి ప్రాణదానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వివిధ రకాలైన అనారోగ్యలతో బాధపడుతు ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధిత రోగులకు మానవత దృక్పథంతో మనం స్వచ్ఛందంగా అందించే రక్తదానం ప్రాణదానంతో సమానమని పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షులు ముని వెంకట సూర్య పేర్కొన్నారు. నగరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తికి అవసరమైన రక్తాన్ని పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ సభ్యులు లైవ్‌లో స్వచ్ఛందంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తహీనతతో బాధపడుతున్న వ్యక్తికి ఓ పాజిటివ్ గ్రూపు 4 యూనిట్లు అవసరం అని వైద్యులు సూచించటంతో బాధిత కుటుంబ సభ్యులు పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ టీమ్ ఆశ్రయించడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన సొసైటీ సభ్యులు కోగిలి సురేష్ రాజు, కోరికల అభిలాష్, జయ చంద్ర, గుమ్మ రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపి సర్టిఫికేట్‌ను అందజేశారు. అనంతరం సమాజంలో ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని ఆకాంక్షించారు.

# బుచ్చి మండలంలో ఆకస్మిక తనిఖీలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన ఆకస్మిక తనిఖీలలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి బుచ్చిమున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి పాల్గొన్నారు. తొలుత దామర మడుగు హై స్కూలులో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేలా కృషి చేయాలన్నారు. అనంతరం బుచ్చి రెడ్డిపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నైట్ షిఫ్ట్‌లో తప్పనిసరిగా డాక్టర్ల పర్యవేక్షణ వుండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి టీడీపీ అర్బన్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడిగా మానం మస్తానయ్య



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్‌సీపీ అనుబంధ విభాగాల బీసీ సెల్ అధ్యక్షుడిగా వరికుంటపాడు మండలం పామూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తొడుగుపల్లి గ్రామానికి చెందిన మానం మస్తానయ్యను ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు మానం మస్తానయ్య మాట్లాడుతూ.. వైసీపీ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, పార్టీకోసం అహర్నిశలు శ్రమించే వారికి తగిన గుర్తింపు ఉంటుందని వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షుడు మానం మస్తానయ్య అన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి, యువ నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డికు, మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు మాజీ ఏఎంసీ షేక్ ఆలి అహ్మద్, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


# రైతులకు మద్దతు ధర కల్పించాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని అభినందించిన మిడతల రమేష్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలో ధాన్యం రైతులకు మద్దతు ధర కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్కు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి వినతిపత్రం ఇవ్వడం అభినందనీయమని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలిపారు. నెల్లూరు జిల్లాలో మద్దతు ధర కోల్పోయి.. రైతాంగం ధాన్యాన్ని విక్రయించు కొంటున్న తరుణంలో అధికారులు ఆలస్యంగా నైనా మేల్కొని రైతుల సమస్యలు తెలుసుకునేందుకు సమావేశాలు ప్రారంభించారు. ఇది శుభ సూచకంగా భావిస్తున్నాం కనీస మద్దతు ధర 19750 ఉండగా నేడు ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న 300 రైతు సేవా కేంద్రాలలో తేమతో సంబంధం లేకుండా రైతు నష్టపోకుండా కొనుగోలు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. వాతావరణంలో వచ్చే మార్పులు వలన ధాన్యంలో వచ్చే తేమ శాతం - వేడికి విరుగుడు లకు రైతులను బాధ్యులు చేయడం సరికాదు. తేమశాతం 17శాతం వరకు పరిగణనలోనికి తీసుకుంటున్నారు. తేమ శాతాన్ని 22 శాతం వరకు మినహాయింపు ఇవ్వాలని తద్వారా ఏ రైతు నష్టపోదని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని మిడతల రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో నెల్లూరు జిల్లా రైతుల వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్న అధికారులు విధివిధానాలతో సంబంధం లేకుండా రైతులను నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. అధికారులు సమావేశాలకు పరిమితం కాకుండా అంతిమంగా రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రమేష్ కోరారు.

# వీఎస్‌యూ స్టాఫ్ ఇంటర్-కాలేజియేట్ క్రీడా టోర్నమెంట్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ఇంటర్-కాలేజియేట్ స్టాఫ్ క్రీడా టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. వివిధ కాలేజీల అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఆరోగ్యంతోపాటు, జట్టు సమన్వయాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో బ్యాడ్మింటన్, టెన్నిస్, చెస్, టేబుల్ టెన్నిస్, త్రోబాల్ వంటి క్రీడల్లో విజేతలు నిలిచిన వీఎస్‌యు, కావలి, వీఎస్‌యు, నెల్లూరు, జవహర్ భారతి కళాశాల, డాక్టర్ ఎస్ఆర్‌జె. డిగ్రీ కళాశాల జట్లను ప్రశంసించారు. క్రీడా బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సీహెచ్. వెంకటరాయులు, టోర్నమెంట్ నిర్వాహకుడు డాక్టర్ ఏ.ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షునిగా అనపల్లి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా విడవలూరు మండలం చౌకచర్ల గ్రామానికి చెందిన అనపల్లి ఉదయభాస్కర్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి తనకు వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని రానున్న కాలంలో వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేస్తాం

**- ఏపీ ఐఐసీ ఐల కమిషనర్ బ్రహ్మయ్య**



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని ఏపీ ఐఐసీ ఐల కమిషనర్ వై.బ్రహ్మయ్య తెలిపారు. గురువారం కమిషనర్ తన చాంబర్లో మాట్లాడుతూ.. ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నులకు సంబంధించి మొత్తం రెండు కోట్ల 70 లక్షలు వసూళ్ళు కావాల్సి ఉండగా 68శాతం ఆస్తి పన్ను వసూళ్ల చేయడం జరిగిందన్నారు. ఇంకా 32శాతం పన్నులు వసూళ్ళు చేయవలసిందన్నారు. వడ్డీ రాయితీ కోసం కొంతమంది పన్నుల చెల్లింపు దారులు ఎదురుచూస్తున్నారని కమిషనర్ తెలిపారు. 2022 సంవత్సరం నుండి ఆస్తి పన్ను వసూళ్ల ఆన్‌లైన్ పేమెంట్ ద్వారానే జరుగుతున్నాయన్నారు. మార్చి 31 నాటికి వసూళ్ల కావలసిన 80లక్షల రూపాయల ఆస్తి పన్ను వసూళ్ల చేసి లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం





**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులను గురువారం వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. ఈ నియామకాల్లో జలదంకి మండలానికి చెందిన ముగ్గురికి పదవులు వరించాయి. నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా వాకా మహదేవరెడ్డి, నియోజకవర్గ వాలంటీర్ వింగ్ అధ్యక్షులుగా కోర్స్ పార్టీ రామిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఒంగోలు రాఘవేంద్రలు నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఉంచి నియోజకవర్గ పదవులు ఇచ్చారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లో వైయస్సార్సీపి అధికారంలోకి వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. అలాగే తమకు ఈ పదవులు దక్కేందుకు కృషిచేసిన నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డికి, యువనేత మేకపాటి అభినవరెడ్డికి, మండల వైసీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అక్రమ లేని లే అవుట్‌లపై అధికారులు కొరడా.!



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలో నిర్మించిన అక్రమ లే అవుట్‌కు సరైన అనుమతులు లేవని పలుమార్లు అధికారులు రియల్ టర్లను హెచ్చరించిన అనుమతు తీసుకోకపోవడంతో అధికారులు గురువారం కొరడా ఝులిపించారు. సరైన అనుమతులు లేకుండా లే అవుట్ నిర్మించరాదని ఇలాంటి వాటిలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోవద్దని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ నయీం, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఆరుమంది అరెస్ట్ : డీఎస్పీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సమీపంలోని పొలాల్లో గంజాయి సేవిస్తున్న ఐదు మందిని, గంజాయి విక్రయించిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేశామని స్థానిక డీఎస్పీ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆయన గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపారు. తగు సమాచారం మేరకు తమ సీఐ జి.గంగాధర్‌రావు సిబ్బందితో మెరుపుదాడులు నిర్వహించగా అక్కడ ఐదుమంది గంజాయి సేవిస్తుండగా అరెస్ట్ చేశారని, వారికి గంజాయి విక్రయించిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. గంజాయి సేవిస్తున్న షేక్ చిన బాదుల్లా (హసనాపురం), షేక్ సుభహాని (ఆత్మకూరు ఎల్ఆర్‌పల్లి), పొన్నపురెడ్డి తరుణ (నెల్లూరు కిసాన్‌నగర్.), షేక్ మౌలాలీ (నెల్లూరు కిసాన్‌నగర్), పల్లా మాలకొండారెడ్డి (కాకుటూరు) లతోపాటు గంజాయి విక్రయించిన ఏఎస్‌పేటకు చెందిన సయ్యద్ అబ్దుల్‌మీరా మొహిద్దీన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ కోసం కోర్టులో హాజరుపరుస్తున్నామని డీఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలు, సేవించడాలపై ప్రత్యేక దృష్టి సారించామని, తరచూ ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ నిఘా ఉంచామన్నారు. గంజాయి సేవించినా, విక్రయించినా అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతామని డీఎస్పీ వేణుగోపాల్ హెచ్చరించారు. ఈసమావేశంలో స్థానిక సీఐ జి.గంగాధరరావు, ఎస్ఐలు షేక్ జిలానీ, ఎస్.సాయిప్రసాద్, కె.శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమికవిద్యను బలహీనపరిచే చర్యలు నిలిపివేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక విద్యను బలహీనపరిచేలా ఉన్న ప్రభుత్వ నిర్ణయాలను నిలిపివేయాలని ఆత్మకూరు పట్టణంలోని ఆది ఆంధ్రా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరారు. ఈ పాఠశాలలోని 3, 4, 5 తరగతులను పట్టణంలోని ఎల్ఆర్‌పల్లిలోని ప్రాథమిక పాఠశాలలో విలీనం చేసేలా ప్రభుత్వం నిర్ణయించడంతో గురువారం విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈమేరకు విద్యా కమిటీ సమావేశంలో కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేశారు. బస్టాండువద్ద ఉన్న ఆదిఆంధ్రాస్కూలు విద్యార్థులను ఎల్ఆర్ పల్లిలోని పాఠశాలలో విలీనం వలన ఇబ్బందికరంగా ఉంటుందని, ప్రధానరహదారిపై నిత్యం రద్దీగా వాహనాల ట్రాఫిక్‌లో విద్యార్థులు వెళ్ళిరావడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా తీర్మానం చేయాలని ఎంయివో కోరగా తాము వ్యతిరేకిస్తూ తీర్మానం చేశామన్నారు. తరగతుల విలీనం ఆపకుంటే అనేకమంది విద్యార్థులు బడిమానేసే పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యపట్ల ఇలాంటి అనాలోచిత చర్యల నిర్ణయం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. వెంటనే తమ పాఠశాల విద్యార్థులను ఇతర పాఠశాలలో విలీనం చేయాలన్న ప్రతిపాదన విరమించుకోవాలని వారు కోరారు.

## పారిశుద్ధ్యం, చోరీల నియంత్రణపై అవగాహన





**చేజర్ల, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, చేజర్ల ఎస్ఐ తిరుమల రావు ఆధ్వర్యంలో చేజర్ల మండలంలోని ఆదురుపల్లి సచివాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు పారిశుద్ధ్యం ప్రాముఖ్యతను వివరించడం, చోరీల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఎస్ఐ తిరుమల రావు మాట్లాడుతూ.. సీసీ కెమె రాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలను అరికట్టవచ్చని తెలిపారు. గ్రామస్తులు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇది ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు ప్రమాదాలను తగ్గించగలదని సూచించారు. పంచాయతీ కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ.. దుకాణాల ముందు చెత్త వేస్తే, ఇంట్లో మురుగునీరు రోడ్డు మీద వదిలితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అయినప్పటికీ, ఎవరైనా నియమాలను ఉల్లంఘిస్తే, పోలీసులకు సమాచారం ఇచ్చి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ అవగాహన సమావేశం గ్రామస్తుల్లో మంచి స్పందన తెచ్చుకుంది.

## సచివాలయాన్ని సందర్శించిన ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరు సచివాలయాన్ని గురువారం స్థానిక ఎంపీడీఓ పి.ఐజాక్ ప్రవీణ్ సందర్శించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరును ఆయన పరిశీలించారు. తప్పకుండా సిబ్బంది బయోమెట్రిక్ హజరునమోదు చేయాలన్నారు. బయోమెట్రిక్ హాజరు ఆధారంగానే జీతాల చెల్లింపులుంటాయన్నారు. అనంతరం హౌస్‌హోల్డ్ జియోటాకింగ్ ఇంకా చేయని ఇళ్ళను కూడా వెంటనే పూర్తిచేయాలని ఆయన సూచించారు. గ్రామంలో పారిశుధ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రతిరోజూ పారిశుధ్యంను పరిశీలిస్తున్న సర్పంచ్ పి.చంద్రశేఖర్‌ను ఎండివో ఐజాక్‌ప్రవీణ్ ప్రశంశించారు. 15వ ఆర్థికసంఘ నిధులు ఉపయోగించి అందరికీ పరిశుభ్రమైన తాగునీటిని అందించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అతిథిగృహాలకు మోక్షం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని అతిథి గృహాలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో మోక్షం లభించింది. ఈనెల 9వతేదీన ఆత్మకూరులో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఫరూక్, సవిత, బీసీ జనార్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ఆత్మకూరులో పర్యటించనున్నారు. సోమశిల రోడ్డులోని ఆర్అండ్‌బి అతిథి గృహంను మంత్రులు ప్రారంభించనున్నారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 1.76కోట్ల రూపాయలతో అతిథిగృహ నిర్మాణానికి శంఖుస్థాపనగావించనున్నారు. గతంలో అనం రామనారాయణరెడ్డి ఆర్అండ్‌బి అతిథిగృహ నిర్మాణానికి 50లక్షల రూపాయలు మంజూరు చేయించి అప్పటి మంత్రులు పితాని సత్యనారాయణ, ఎన్.రఘువీరారెడ్డి, తోట నర్సింహంలను రప్పించిన ఆనం అతిథిగృహ నిర్మాణానికి శంఖుస్థాపన గావించారు. భవననిర్మాణం పూర్తియినా కొరవ పనులు కొన్ని నిలిచిపోయాయి. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఈ భవనం దిష్టిబొమ్మలా దర్శనమిస్తుండగా మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా విజయం సాధించి రాష్ట్రదేవాదాయశాఖామంత్రి బాధ్యతలు స్వీకరించిన ఆనం రామనారాయణరెడ్డి వెంటనే పరిశీలించి కలెక్టర్‌తో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరు చేయించగా పనులు పూర్తవడంతో 9వతేదీ మంత్రులు ప్రారంభించనున్నారు. కాగా పంచాయతీరాజ్ అతిథిగృహం పదేళ్ళుగా నిర్లక్ష్యానికిగురై శిథిలమైంది. ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించి నూతన అతిథిగృహం నిర్మించేలా 1.76కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. ఈ అతిథిగృహ నిర్మానానికి 9వతేదీ మంత్రులు శంఖుస్థాపనచేయనున్నారు. ఎట్టకేలకు మళ్ళీ ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యేగా రావడంతో అతిథిగృహాలకు మోక్షం లభించిందని సర్వత్రా సంబరపడుతున్నారు.



# చౌకచర్ల సుధీర్ నాయుడుకు ఘనంగా సత్కారం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మీడియా పబ్లిక్ రిలేషన్ సెల్ జిల్లా చైర్మన్ చౌకచర్ల సుధీర్ నాయుడును నియమించడం ఎంతో హర్షదాయకమని శివాజీ యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు మోపూరు భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని మహాత్మా గాంధీ నగర్ 3 ఎం.కార్ స్టూడియోలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెలమ యూత్ ఫౌండేషన్ కార్యదర్శిగా అనేక రక్తదాన శిబిరాలను చౌక చర్ల సుధీర్ నాయుడు నిర్వహిస్తూ ప్రజలకు తన వంతు సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఆయన నిరంతరం పనిచేస్తుంటారని ప్రశంసించారు. అవెన్యూస్ స్కూల్ అధినేత కృష్ణ చైతన్య హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ మీడియా పబ్లిక్ రిలేషన్స్ జిల్లా చైర్మన్‌గా ఆయన మరింత రాణించాలని ఆకాంక్షించారు. నూతనంగా పదవి పొందిన చౌకచర్ల సుధీర్ నాయుడు మాట్లాడుతూ.. ప్రజలకు మానవ హక్కులకు సంబంధించి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చౌకచర్ల సుధీర్ నాయుడును పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ వోక్స్ అధినేత వెంకటాద్రి, కార్తికేయ ట్రేడర్స్ అధినేత తేజ నాయుడు, ఆల్తుర్తి యోగేష్ నాయుడు, చీకవోలు శ్రీనివాసులు నాయుడు, జలదంకి ఎలమందయ్యా, మునిశేఖర్ నాయుడు, వెంగళరావునగర్ సాయిబాబా ఆలయ కమిటీ శ్రీనివాసులు నాయుడు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తరగతుల విలీననిర్ణయంతో చెలరేగుతున్న ఆందోళనలు

- సాగుతున్న నిరసనలు
- కమిటీల వ్యతిరేక తీర్మానాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వం పలునిర్ణయాలతో ప్రాధమిక విద్యావ్యవస్థను అస్థవ్యస్థం చేశారంటూ ప్రజలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు తీవ్రంగా ఆవేదనకు గురికాగా నేటి ప్రభుత్వం అప్పటి 117జివోను రద్దుచేయడంతో అందరూ సంబరపడగా తాజా తరగతుల విలీన నిర్ణయాలతో ఆందోళనలు చెలరేగుతున్నాయి. నిరసనలకు దిగుతున్నారు. పాఠశాల విద్యాకమిటీల ఆమోదం పొందాలని ప్రభుత్వం యత్నించగా పలు పాఠశాలకమిటీలవారు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేశారు. గత ప్రభుత్వం 117జివోతో అనేక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. దాంతో అనేక ప్రాధమిక పాఠశాలల్లో 1,2 తరగతులే కొనసాగగా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడం, అనేక పాఠశాలలు 10లోపు విద్యార్థులతో కొనసాగడం, కొన్ని పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడడం జరిగింది. అప్పట్లో ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల వారు తీవ్రంగా వ్యతిరేకించినా ప్రభుత్వం పట్టించుకొనకుండా తమ నిర్ణయం మేరకే పాఠశాలలను కొనసాగించారు. కాగా నేటి ప్రభుత్వం గతంలో ఇచ్చిన 117జివోను రద్దుచేయడంతో హమ్మయ్య అంటూ పలువురు ఊపిరిపీల్చుకోవడంతోపాటు సంబరపడసాగారు. కానీ ప్రభుత్వం 117జివో రద్దుతోపాటు తాజా ఉత్తర్వులిస్తూ ప్రాధమిక విద్యావ్యవస్థను మెరుగుపరచాలంటూ పలు నిర్ణయాలతో ఉత్తర్వులిచ్చారు. పంచాయతీకొక మాడల్ ప్రాధమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, అందులో 60మంది అంతకుమించి విద్యార్థులుంటే ఐదు మంది ఉపాధ్యాయులను నియమించాలని, ఒక కిలోమీటరులోపు ప్రాధమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను మాడల్ స్కూల్లో విలీనం చేయాలని, గతప్రభుత్వం హైస్కూల్స్‌లో విలీనం చేసిన 3, 4, 5 తరగతుల విద్యార్థులను వెనక్కుతూవాలని నిర్ణయించారు. ప్రస్తుతం 1నుండి5 తరగతులతో మాడల్‌స్కూల్‌గా, 1, 2 తరగతులతో కొనసాగే స్కూల్స్‌ను ఫౌండేషన్‌స్కూల్స్‌గా, 1నుండి 5తరగతుల్లో 60లోపు విద్యార్థులుంటే బేసిక్‌ప్రైమరిస్కూల్స్‌గా నామకరణం చేసి అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఉపాధ్యాయసంఘాలవారు కూడా అందుకు సమ్మతి తెలిపారు. తీరా చూస్తుంటే 1కిలోమీటరే కాకుండా 3, 4కిలో మీటర్ల దూరం ఉన్నా తరగతులను మాడల్‌స్కల్‌లో విలీనం చేయడం,



విద్యార్థులలేమితో మూపతపడి ఉన్న రావులకొల్లు పాఠశాల భవనం

ప్రధానరహదారులు, వాగులు, నదులు అడ్డంగా ఉంటే ఆ పాఠశాలల విద్యార్థులను తరలించడకూడదని చెప్పినా ఆ నిబంధనకూడా పరిగణలోకి తీసుకొనకపోతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయసంఘాలవారు, పలువురు ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. దాంతో విద్యాశాఖాధికారులను ప్రక్కనబెట్టిన ప్రభుత్వం ఆర్డీవో తదితర అధికారులతో వివరాలు తెప్పించుకొని ప్రతిపాదనలు సిద్ధం చేశారని, అందుకు గాను పాఠశాల విద్యాకమిటీల సమావేశాలు గురువారం నిర్వహించి సరికొత్త విధానానికి సమ్మతి తెలిపే తీర్మానాలు చేయించాలని నిర్ణయించగా పలు కమిటీల వారు తరగతుల విలీనానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తున్నారని తెలుస్తోంది. 3, 4కిలో మీటర్ల లోని పాఠశాలలకు విద్యార్థులు వెళ్ళాలంటే అత్యంత అసౌకర్యం, ఆందోళనకరంగా ఉంటుందని, గత ప్రభుత్వం విలీననిర్ణయంను రద్దు చేశారని సంబరపడుతుండగా ఈ ప్రభుత్వం కూడా తరగతుల విలీనం అంటుండడం బాధాకరంగా ఉందని, ఉప్పొంగిన సంతోషం క్షణాల్లో మటుమాయం అన్న చందంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ తాజా ప్రతిపాదనల ప్రకారం ఆత్మకూరు మండలంలో పరిశీలిస్తే ప్రభుత్వ పరంగా మొత్తం 73పాఠశాలలున్నాయి. గతంలో 7 క్లస్టర్లు కాగా తాజాగా 3క్లస్టర్లే ఉంటాయి., దేపూరు, బండారుపల్లి ప్రాధమికోన్నత పాఠశాలల్లో 6,7 తరగతులను రద్దు చేయనున్నారు. ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలు 61కాగా 1,2తరగతులతో కొనసాగే ఫౌండేషన్‌స్కూల్స్ 32 ఉండేలా, మాడల్‌స్కూళ్లు 18, బేసిక్‌ప్రైమరిస్కూళ్ళు 11ఉండేలా ప్రతిపాదించారు. 32స్కూళ్ళలోని 3,4,5 తరగతులను ఇతర గ్రామాల పాఠశాలల్లో, పట్టణంలోని ఇతర ప్రాంతాల స్కూళ్ళలో విలీనం చేసేలా ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు వెలువడడంతో పలుగ్రామాల్లో, పట్టణంలోని పలువార్డుల్లో పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు తీవ్రంగా ఈ నిర్ణయాలను వ్యతిరేకిస్తే ఆందోళనతో నిరసనకు దిగుతున్నారు. అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. తమ పాఠశాలలోని 3, 4, 5తరగతుల విద్యార్థులను ఇతర దూరంగా ఉన్న పాఠశాలల్లో విలీనం చేస్తే అత్యంత ఇబ్బందికరంగా ఉంటుందని చెబుతూ ఈ నిర్ణయం నిలిపివేయాలని కోరుతున్నారు. గురువారం జరిగిన విద్యాకమిటీల సమావేశాల్లో కూడా పలువురు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేశారని తెలుస్తోంది. ఉపాధ్యాయ సంఘాలవారు కూడా పలువురు ప్రభుత్వ తరగతుల విలీన ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యను మెరుగుపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ఈ మార్పులు అని చెబుతున్నా ఆచరణలో ఒక గ్రామంనుండి మరో గ్రామానికి 3,4,5తరగతుల చిన్నారులను పంపడం అత్యంత అసౌకర్యం, ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. మరి ప్రభుత్వం పునరాలోచిపస్తుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.



ఆత్మకూరులో విద్యార్థులు,తల్లిదండ్రులు నిరసన తెలుపుతున్న దృశ్యం



తరగతుల విలీనమొద్దంటూ ఆర్డీవోకు విన్నవిస్తున్న గ్రామస్థులు

# పద్ధతి మార్చుకోకుంటే చర్యలు తప్పవు

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకస్మిక తనిఖీలు
- బుచ్చి సీహెచ్‌సీలో నైట్ షిఫ్టులో డాక్టర్లు వుండాలి
- మధ్యాహ్న భోజన పధకంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- విద్యాకమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైద్య సేవలకు సంబంధించి నిర్లక్ష్యాన్ని సహించనని, రోగులకు డాక్టర్లు, వైద్య సిబ్బంది తప్పనిసరి అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హెచ్చరించారు. బుచ్చిరెడ్డిపాళెం కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో గురువారం ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాస్పిటల్ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో వివిధ వార్డులలో రోగులకు అందిస్తున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయ పరిస్థితులలో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే రోగుల సౌకర్యార్ధం నైట్ షిఫ్టులో తప్పనిసరిగా డాక్టర్ల పర్యేక్షణ వుండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని బుచ్చిరెడ్డిపాళెం కమ్యూనిటి హెల్త్ సెంటర్ వైద్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అసంపూర్తిగా వున్న అదనపు బ్లాక్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గుండె పోటుతో బాధ పడుతూ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంటున్న బుచ్చి 3వ సచివాలయ వీఆర్ఓ బట్టు సుధాకర్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు. సిబ్బంది కొరతకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం కమ్యూనిటి హెల్త్‌సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మజ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ సీనియర్ నాయకులు ఎంవి శేషయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెరగాలి..

ఆకస్మిక తనిఖీలలో భాగంగా దామరమడుగు ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సందర్శించి మధ్యాహ్న భోజన పధకం తీరుతెన్నులను పరిశీలించారు. 416 మంది ఉన్న హైస్కూల్‌లో 283 మంది విద్యార్థులు మాత్రమే హాజరయిన సంఘటనకు సంబంధించి ఇంచార్జి హెడ్ మాస్టర్ నరసింహ రావును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రశ్నించారు. విద్యార్థుల హాజరు పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల దేనని స్పష్టం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచి, శుచి, నాణ్యతలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణలో విద్యాకమిటీలు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తల్లిదండ్రులు సైతం తరచూ పాఠశాలలకు వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని కోరారు. పిల్లల ఉజ్వల భవిషత్తుకు అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలన్నారు. విద్యా ప్రమాణాలు పెంచే దిశగా విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలన్నారు. విద్యాకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, చేజర్ల మహేష్, బెజవాడ జగదీష్, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుక గురువారం నెల్లూరులోని అనిల్ గార్డెన్స్‌లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల (జూనియర్స్) యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆర్‌వి కృష్ణారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ రాణా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విజయభాస్కరరావు, మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అకాడమిక్ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు అతిథులు మొమెంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాలల వార్షికోత్సవ వేడుకలకు వీఎస్‌యు వైస్ ఛాన్సలర్ విజయభాస్కరరావు, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ విచ్చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల దినాభివృద్ధికి విక్రమ సింహపురి యూనివర్సిటీ అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. అతిథులు అందించిన విలువైన, సూచనలు విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్ విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ముందడుగు వేయాలన్నారు. లక్ష్యసాధన దిశగా ముందు అడుగు వేసేవారు. ప్రణాళిక బద్ధంగా విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో విక్రమసింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎంతో మంది మహనీయులు పుట్టిన జిల్లా నెల్లూరు జిల్లా అని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా అమరజీవి పొట్టి శ్రీరాములు, తిక్కన సోమయాజులు, నడయాడిన నేల అని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి వృత్తుల్లో దేశానికి సేవ చేస్తూ ప్రజలందరికీ స్ఫూర్తినిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు ఇతను నా బిడ్డ అని చెప్పుకునే విధంగా ఎదగడం మనం చదువుకున్న పాఠశాల లేదా కళాశాలలకు మనం అతిథిగా వెళ్లడం మన సంతకాన్ని ఆటోగ్రాఫ్‌లా ఇతరులు తీసుకునేలా ఎదగడం ఈ మూడు లక్ష్యాలుగా విద్యార్థులు నిర్దేశించుకున్నట్లయితే వారు జీవితంలో తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియాను అవసరం ఉన్నంత మేరకే వినియోగించుకుంటూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం తనకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మహనీయుల చరిత్ర తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు సీబీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, వీఎస్‌యు వైస్ ఛాన్సలర్ విజయభాస్కర రావు విచ్చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు అతిథులు ఇచ్చిన సందేశం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదిగేందుకు వారిచ్చిన స్ఫూర్తి ఎనలేనిదన్నారు. లక్ష్మీనారాయణ నిజాయితీ గల అధికారిగా పేరు పొంది ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఏఓ హరి, చిరంజీవి సుధారాణి, అన్ని క్యాంపస్‌ల ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సివిడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227


## నాగరాజ-నాగలక్ష్మి విగ్రహ పునః ప్రతిష్ట



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలోని శ్రీ వేద శాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నందు గురువారం శబరిమలై అయ్యప్ప స్వామికి ప్రీతిపాత్రమైన శ్రీ నాగరాజ, నాగలక్ష్మి దేవతల విగ్రహ పునఃప్రతిష్ట, అభిషేక కార్యక్రమాలు గురువారం కేరళ సాంప్రదాయ ఆగమ శాస్త్ర బద్ధంగా కేరళ తంత్రులు చే అయ్యప్ప దేవస్థానం వారు ఘనంగా నిర్వహించారు. తదుపరి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గద్దం రత్నయ్య, పిటి జగన్నాథం, కేజీ శంకర్ పలువురు సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అయ్యప్ప స్వామి వారి దేవస్థాన ప్రతిష్ట దినోత్సవం సందర్భంగా శ్రీ స్వామి అయ్యప్పస్వామి వారికి నెయ్యాభిషేకం, నవకాభిషేకాలు, పుష్పాభిషేకం ఘనంగా కేరళ సంప్రదాయ ఆగమ శాస్త్ర బద్ధంగా కేరళ తంత్రులచే జరుగుతుందని, అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గూడల శేషగిరిరావు, కత్తుల వెంకటరత్నం తెలిపారు.

## వెట్టి చాకిరి కార్మికులను గుర్తించడంలో..

# కీలకంగా వ్యవహరించాలి : కలెక్టర్ ఆనంద్





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. ఈనెల 9న వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కొరకు సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవశ్యమన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం కూడా వెట్టిచాకిరీ కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్యపాత్ర పోషించాలన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ జిల్లా స్థాయిలో పొంది, తదనంతరం డివిజనల్ స్థాయిలో, మండల స్థాయిలోని అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. కేసులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. రెవిన్యూ, పోలీస్, లేబర్, విద్యా, వైద్య ఇతర శాఖల సమన్వయ కృషితోనే వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి గంటా ప్రియాంక వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానాన్ని పీపీటీ ద్వారా సోదాహరణంగా వివరించారు. అధికారులు నిర్వహించే తనిఖీలు ఎంతోమంది అభాగ్యుల జీవిత తలరాతలను మారుస్తుందన్నారు. ఈ కార్యశాలలో అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ప్రతినిధి షేక్ బషీర్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, ఆర్డీవోలు అనూష, పావని, వంశీకృష్ణ, డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్ఓ సుజాత, డీఆర్డిఏ, హౌసింగ్ పీడీలు నాగరాజు కుమారి, వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పనిచేయండి : సోమిరెడ్డి





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సచివాలయ ఉద్యోగులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచన వెంకటాచలం మండలం ఇడిమేపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి రికార్డులు పరిశీలించడంతోపాటు పలువురు ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ సక్రమంగా విధులు నిర్వర్తించడంతోపాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, సూచన ప్రధానంగా గిరిజనులతో పాటు ఇతర వర్గాల్లోని నిరుపేదలు 100శాతం మందికి ఆధార్ కార్డులు అందేలా చూడాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సూచించారు.

## తరగతుల విలీనానికి విద్యార్థుల ఒంటికాలితో నిరసన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 17వవార్డు పరిధిలోని ఉర్దు పాఠశాలకు చెందిన 3, 4, 5 తరగతులను ఇతర పాఠశాలలో విలీనం చేయరాదని ఆ పాఠశాల విద్యార్థులు, వారి తలిదండ్రులు కోరారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు వ్యతిరేకిస్తూ గురువారం పాఠశాల ఎదుట ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. తమ పాఠశాల స్థాపించి 40 సంవత్స రాలైందని, ఇపుడు ఇతర పాఠశాలలో విలీనం చేయడం తగదని వారు పేర్కొన్నారు. లోకేష్‌మామయ్యా తమ పాఠశాలను మార్చవద్దంటూ వారు విన్నవించారు. పాఠశాల తరగతుల విలీన ప్రతిపాదన తమను ఆవేదనకు గురిచేస్తుందన్నారు. బిడ్డలకు పాఠశాల అందుబాటులో ఉంచాల్సి ఉండగా ఇతర స్కూల్లో విలీనం చేయబూనడం అత్యంత ఇబ్బందికరమని వారు పేర్కొంటూ ప్రభుత్వం ఈ నిర్ణయం నిలిపివేయాలని వారు కోరారు.